సామాజిక భద్రతకు పింఛను దోహదం : మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: సింగుపురం పంచాయతీకి చెందిన 56మంది లబ్ధిదారులకు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పింఛను పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం క్యాంప్ కార్యాలయంలో సంబంధిత లబ్ధిదారులకు పింఛను అందజేసి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 1236 మందికి ప్రతి నెలా 46 లక్షల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. సామాజిక భద్రతలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతినెలా క్రమం తప్పకుండా ఒకటో తేదీనే పింఛను ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారని, ఇందుకు వలంటీర్లు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వినియోగించుకుని జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలని సంబంధిత లబ్ధిదారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, ఈవో పిఆర్‌అర్డీ ప్రకాష్‌రావు, సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు, ఎంపీటీసీలు నక్క శంకర్, బగ్గు అప్పారావు, వైఎస్సార్సీపీ నాయకులు రంధి రాజారావు, మాజీ సర్పంచ్ గుండ మోహన్ తదితరుల పాల్గొన్నారు.

అంగన్వాడీలకు యూనిఫాం పంపిణీ

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు శుక్రవారం యూనిఫాంతో పాటు చిన్న పిల్లల తూనిక యంత్రాలు, ఎత్తు కొలిచే పరికరాలు పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి, ఆరంగి మురలీధర్ చేతుల మీదుగా అంగన్వాడీ సిబ్బందికి అందచేశారు. ఈ సందర్భంగా ఎంపిపి, మురలీధర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పౌష్టికాహారాన్ని అందిస్తుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంగన్వాడీ సిబ్బంది అర్హులైనవారందరికీ అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి, చింతు అన్నపూర్ణ, వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రతినిధి, పంగ బావాజీనాయుడు, శ్రీశైన కార్పొరేషన్ ఛైర్మన్ ప్రతినిధి, చీపురు కృష్ణమూర్తి, పొందర కార్పొరేషన్ ఛైర్మన్ ప్రతినిధి, రాజాపు అప్పన్న, వైసిపి నాయకులు, చింతు రామారావు, పాగోటి రాజారావు, సురంగి నర్సింగరావు, చింతల వేంకటరమణ, యాళ్ళ కృష్ణంనాయుడు, బోయిన బాలకృష్ణ, రమణసాహు, ఎంపిటిసిలు, వైశ్యరాజు కేశవరాజు, డేవిడ్, నేతింటి రాజేశ్వరరావు, వి.యస్.పురం, గొట్టిపల్లి సర్పంచ్‌లు, పుట్టా ఆదిలక్ష్మి, అవ్వ రవీంద్రరెడ్డి, ఐసిడియస్ పివో, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతక గ్రహీత డాక్టర్ రామారావుకి ఘన సత్కారం

విశాలాంధ్ర-ఆమదాలవలస: తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పైడి రామారావు ను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉత్తమ పరిశోధకులుగా ఎంపిక చేసి గోల్డ్ మెడల్ బహుకరించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఘనంగా సత్కరిస్తూ అభినందనలు తెలియజేశారు. మహేంద్ర గిరులలో పుట్టగొడుగులపై చేసిన పరిశోధనకు గాను రామారావు ఈ అవార్డుకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డా ఎం. సత్యనారాయణ రావు ఈసందర్భంగా తెలిపారు. తమ కళాశాల అధ్యాపకులు ఈ అవార్డుకు ఎంపిక పట్ల గర్వకారణంగా ఉందని, విద్యార్థినీ విద్యా ర్థులు వీరిని ప్రేరణగా తీసుకొని డిగ్రీ స్థాయి నుంచే పరిశోధన పట్ల ఆసక్తి కనపరచాలని పేర్కొ న్నారు. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పైడితల్లి మాట్లాడుతూ రామారావు వృత్తి బోధన అయితే ప్రవృత్తి నిత్య పరిశోధకులు గా అనేక వ్యాధులను నయం చేసే వైద్యు లుగా పేరు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, సీతారాం, అచ్యుత రావు, సీతారత్నం, మహేశ్వరి, హారిక, సీనియర్ అసిస్టెంట్ కరువు తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పర్యాటక ప్రదేశాల అన్వేషణ పోటీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం : 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ కొత్త ప్రదేశాల అన్వేషణ వీడియో పోటీలు నిర్వహిస్తోంది. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆయా ప్రాంతాల్లోని కొత్త ప్రదేశాలను వీడియో తీసి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈనెల 25లోగా (ఏపీటూరిజం. ఏపీ.జీవోవీ.ఇన్) ద్వారా ఆప్ లోడ్ చేయాలి. మూడు నిమిషాల నిడివి కలిగిన వీడియోలను తీయాలి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ పట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన వారు ఈ పోటీలకు అర్హులు. కొత్త పర్యాటక ప్రదేశాలను గుర్తించే పనిలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి నడిమింటి నారాయణ రావు తెలిపారు. మొదటి విజేతకు రూ.10 వేలు, రెండో విజేతకు రూ.5 వేలు, మూడో విజేతకు రూ.3 వేలు నగదు బహుమతి ఇవ్వను న్నారు. అలాగే ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందన్నారు.

మాజీ ఎంపీటీసీ అప్పలస్వామి మృతి

విశాలాంధ్ర సంతబొమ్మాళి : ఈ మండలం ఉమిలాడ ఎంపీటీసీ అర్జాల అప్పలస్వామి శుక్రవారం మృతి చెందారు. ఎంపీటీసీ పదవీ బాధ్యతలు చేపట్టే ముందు కాలంలో, దేశ రక్షణ సైనికుడిగా 1971 వ సంవత్సరంలో ఉద్యోగంలో చేరారు. పదవీ విరమణ పొందిన తరువాత స్వగ్రామమైన ఉమిలాడ గ్రామానికి చేరుకొని 2014 వ సంవత్సరంలో ఎంపీటీసీలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీగా పోటీ చేసి, ఎంపీటీసీగా పోటీచేసి గెలుపొందారు. ఎంపీటీసీ గా మండల సర్వ సభ్య సమావేశాల్లో పాల్గొని, పలు గ్రామ సమస్యలు అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, గ్రామ అభివృద్ధి కి కృషి చేశారు. అప్పల స్వామి మృతి పట్ల కుటుంబ సభ్యులు రాములమ్మ, వెంకటరమణ, నరేష్ కుమార్, గీత, పార్టీలకతీతంగా గ్రామ పెద్దలు, యువకులు సంతాపం వ్యక్తం చేశారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సందర్శన

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి మండలంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ లో మన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పెట్టించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు శుక్రవారం సందర్శించారు. మా నియోజకవర్గం లో కూడ ఎన్నో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ పెట్టించటం జరిగిందని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసిన నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా, కక్ష పూరితంగా అరెస్టు చేయడం. సరికాదని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బగాది శేషగిరిరావు, బోయిన రమేష్, వెలమల కామేశ్వరరావు విజయలక్ష్మి, రెడ్డి అప్పన్న, చాపర గణపతి రావు, మట్టా పురుషోత్తం, బుడంకాయల అభిలాష్, దల్లి ప్రసాద్ రెడ్డి,ధవల రామచంద్రరావు, మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలే వినియోగించండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ బాధ్యతాయుతంగా నిర్వహించాలని జె.సి.ఐ కోరింది. శుక్రవారం పట్టణంలో ఏ.ఎస్.పేట నుండి ధనరాజ తులసమ్మదేవాలయం వరకూ జె.సి.ఐ ప్రతినిధులు బైక్ ర్యాలీ చేపట్టి ప్రజలకు మట్టి బొమ్మలను వినియోగించాలని విజ్ఞప్తి చేసారు. రసాయనాల పూతతో, ప్లాస్టర్‌తో తయారు చేసిన విగ్రహాలను పూజకు వినియోగించకూడదని, వాటి వినియోగం వల్ల కాలుష్యం పెరుగుతుందని, నిమజ్జనం చేసిన విగ్రహాలు చాల రోజుల పాటు నీళ్ళలో కరగకుండా నీరు పాడైపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.సి.ఐ అధ్యక్ష కార్యదర్శులు స్వరూప్‌కుమార్, షణ్ముఖరావు, పూర్వ అధ్యక్షులు గోరు డిల్లేసు, పవన్, ప్రవీణ్, నవీన్‌లతో పాటు పలువురు పి.ఈ.టిలు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఇంజనీర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ లోల్ల రాజేష్ చేతుల మీదుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నేడు భారతదేశంలో ఇంజనీర్స్ చేస్తున్నటువంటి కృషి ఇంజనీర్స్ యొక్క పాత్ర అలాగే ఇంజనీర్స్ యొక్క కృషి ఫలితంగా భారత్ అన్ని రంగాలలో ప్రపంచంలో ప్రథమ స్థానం లో నిలబడిందని తెలియజేశారు.ఈ మధ్యనే ప్రయోగించిన చంద్రయాన్ 3 యొక్క విజయంలో ఇంజనీర్స్ యొక్క పాత్ర ఎంతో ఉందని తెలియజేశారు.అనంతరం ఇంజనీరింగ్ చదివిన కరస్పాండెంట్ రాజేష్ కు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పండి బిందు మాధవి, ఏవో రాణి,టీచర్స్ గీత, ప్రణీతతో పాటు విద్యార్థులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

- ప్రజల దృష్టి మళ్లించేందుకే స్కిల్ డెవలప్మెంట్ కేసు
- ప్రజాక్షేత్రంలో వైసీపీకి పెరుగుతున్న వ్యతిరేకత
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామిక చర్య అని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. స్థానిక 80ఫీట్ రోడ్‌లోని టిడిపి జిల్లా కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ 'మేము సైతం బాబు గారికి తోడు' అనే నినాదంతో స్థానిక టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు రిలే నిరాహార దీక్షలు మూడో రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలనపై ప్రజల్లో వ్యవతిరేకత రోజు రోజుకు పెరుగుతుందన్నారు. ప్రజల దృష్టిని పక్కదారి పట్టిం చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసును తెరమీదకు తీసుకువచ్చి ప్రాథమిక ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శ మన్నారు. ఓటమి భయంతో జగన్‌మోహన్ రెడ్డి ఇలాంటి చర్యలకు పాల్పడుతూ అరాచక పాలన కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి 3 లక్షల మందికి పైగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి 85 వేల మందికి పైగా చంద్రబాబు నాయుడు ఉద్యోగాలు కల్పించారన్నారు. ఆయన్ను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. సంబంధిత కంపెనీ లెక్కలను పరిశీలించకుండా కనీసం ఎఫ్ఐఆర్‌లో పేరు కూడా లేని చంద్రబాబును అరెస్టు చేయడం శోచనీయమన్నారు. త్వరలోనే కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారన్నారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షులు మదారవు వెంకటేష్, టీడీపీ నాయకులు కొర్ను ప్రతాప్, చింతు సుధాకర్, నగర పలు వార్డు ఇన్‌చార్జీ లు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘాలకు డీసీసీబీ రుణమేళా

విశాలాంధ్ర-ఆమదాలవలస: స్థానిక రైతు సంఘాలకు డిసిసిబి ద్వారా రుణాలను శుక్రవారం మంజూరు చేశారు. డి.సి.సి.బి. బ్యాంకు మేనేజర్ డి.సంధ్యారాణి ఆధ్వర్యంలో మహిళా రైతు సంఘాలకు రుణమేళా నిర్వహించి 12 సంఘాలకు గాను 12 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో తోటోద అక్కివరం వి.వో.ఏ.రాజేశ్వరి, క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, రామప్పడు పాల్గొన్నారు.

- వెదుళ్ళ వలస గ్రామ సంఘ కార్యాలయం ప్రారంభం... మహిళా స్వయం శక్తి సంఘాలతో ఏర్పాటు అయిన వెదుళ్ళవలస మహిళా పరస్పర సహాయ సహకార గ్రామ సంఘం 1995 చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తమ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం కార్యాల యాన్ని మండల మహిళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో సర్పంచ్ చిలకలపల్లి సురేష్ ప్రారంభించి మహిళలకు అప్పగించారు. ఈ గ్రామ సంఘంలో 19 స్వయం శక్తి సంఘాలలో 213 మంది సభ్యులుగా ఉన్నారు. ఇందులో 15 సంఘాలు ఏ గ్రేడ్ లోనూ, 3 సంఘాలు బి గ్రేడ్ లోనూ, 1 సంఘం సీగ్రేడ్‌లోనూ ఉన్నాయి. రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఎనిమిది ఏర్పడ్డాయి. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకొని అర్హులంతా సద్వినియోగం చేసుకుంటున్నారు. మండలంలో గల అందరు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు అంతా తమ పంచాయితీలో గల గ్రామైఖ్య సంఘాల మహిళలకు సమావేశాల నిర్వహణకు, స్వంత కార్యాల యాలను ఏర్పాటు చేయించి ప్రారంభిస్తున్నందులకు వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మా రావు కృతజ్ఞతలు తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ సుభద్ర వివోఏలు రాజకుమారి, రమా తో పాటు గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నగరంలోని ఎల్ ఐ సి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఇంజనీర్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె శివశంకర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాల వేసి అంజలిఘటించి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంబించారు. శివశంకర్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి గొప్ప వ్యక్తి జయంతిని భారతదేశం అంతటా ఇంజనీర్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. మన కళాశాలలో అందించే ఎలక్ట్రానిక్స్ విభాగం ద్వారా మంచి ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్లుగా తయారవుతారన్నారు. ప్రస్తుత రోజులలో కమ్యూనికేషన్ రంగంలో ఎలక్ట్రానిక్స్ ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి సంతోష్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గొప్ప ఇంజనీర్ గా భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేశారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తికీ భారత ప్రభుత్వం భారతరత్నను ఇచ్చి గౌరవించిందన్నారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందినవారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్స్ ల్యాబ్ అసిస్టెంట్ పేడాడ శ్రీనివాస రావు, లైబ్రేరియన్ కమల్ కుమార్, ఎలక్ట్రానిక్స్ విభాగ విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఇంజనీర్ గొప్పతనాన్ని చాటిన మోక్షగుండం

గాంధీ మందిరంలో జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: భారతీయ ఇంజనీర్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్ఫూర్తిదాత భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని వక్తలు పేర్కొన్నారు. నగరంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య 162వ జయంతి వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా విగ్రహ దాతలు, శ్రీకాకుళం జిల్లా లైసెన్స్ డ్ టెక్నికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ బృందం మోక్షగుండం విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు హారిక ప్రసాద్ మాట్లాడుతూ భారతీయ ఇంజనీర్ నైపుణ్యాన్ని మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రపంచానికి తెలియజేశారన్నారు. దేశంలోని ఎన్నో చారిత్రక కట్టడాలుకు మోక్షగుండం సాంకేతిక సహకారాన్ని అందించారన్నారు. వందేళ్లు జీవించిన మోక్ష గుండం విశ్వేశ్వరయ్య ఖ్యాతి కలకాలం వర్ధిల్లుతూ ప్రతి ఇంజనీర్‌కు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు. దేశం అభివృద్ధి లో ఇంజనీర్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ నిక్కు అప్పన్న అన్నారు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఖ్యాతిని వివరిస్తూ అవధాన పండితులు పైడి హరినాధరావు పద్యాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో లైసెన్స్ టెక్నికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు వాండ్రంగి శ్రీను, డి.ఎల్.ఎస్.మూర్తి, వి. శ్రీనివాసరావు, బి. సత్యనారాయణ, జి.శ్రీనివాసరావు, ఎం.రవి కుమార్, బి.రమేష్, కె.కిరణ్, గాంధీ మందిర బృందం పందిరి అప్పారావు, మెట్ట అనంతంభట్లు, నక్క శంకర్రావు, జె.శ్రీనివాసరావు, వి.కామేష్ తదితరులు పాల్గొన్నారు.

పలాసలో ఉద్రిక్తత

- టీడీపీ నిరాహారదీక్ష భగ్నం...
- మాజీ ఎమ్మెల్యే శివాజీని తరలింపు
- అస్వస్థతకు గురైన శివాజీ...
- తండ్రి ఆచూకి కోసం శిరీషా కన్నీటి పర్యంతం

విశాలాంధ్ర-పలాస : టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శుక్రవారం కాశీబుగ్గలో మాజీ టీడీపీ కౌన్సిలర్ శాసనపురి మోహనరావుకు చెందిన ప్రైవేటు స్థలంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షను శుక్రవారం కాశీబుగ్గ పోలీసులు భగ్నం చేశారు. దీంతో పలాస కాశీబుగ్గలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. ఉదయం దీక్ష శిబిరం వద్దకు కాశీబుగ్గ డిఎస్‌పి నాగేశ్వరరావురెడ్డి, కాశీబుగ్గ రూరల్ సి.ఐ శంకరరావులతో పాటు పలు పోలీసు స్టేషన్లకు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్లు చేరుకున్నారు. దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి శివాజీను పోలీసులు ఈడ్చుకొని పోలీసు వాహనం వద్దకు తీసుకు వెళ్తుండగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. వారిని పక్కకు తొలగించి శివాజీని తీసుకువెళ్లిన పోలీసులు ఆయన ఆచూకిపై 2 గంటలు పాటు సమాచారం ఇవ్వలేదు. ఇంతలో గౌతు శివాజీ అస్వస్థతకు గురి అయ్యారని కాశీబుగ్గలో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారని ప్రచారం జరగడంతో ఈ విషయం తెలుసుకున్న శిరీషా పలాస ప్రభుత్వాసుపత్రిని, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చూసినా తండ్రి ఆచూకి లభ్యం కాలేదు. దీంతో ఆయన కుమార్తె గౌతు శిరీషా దీక్షలో పాల్గొన్న టీడీపీ నాయకులు దువ్వాడ క్రిష్ణమూర్తి నాయుడు, మాజీ ఎమ్మెల్యే దువ్వాడ నాగావళి, శివాజీ సతీమణి విజయలక్ష్మి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్, రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు లొడగల కామేష్‌యాదవ్, టీడీపీ కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా పోలీసు స్టేషన్ వద్దకు చేరుకొని ధర్నా చేపట్టారు. తన తండ్రి ఆచూకి తెలపాలని పోలీసు అధికారులను నిలదీశారు. వారితో వాగ్వాదానికి దిగారు. తమ తండ్రిని ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పాలంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రికి ఏమైనా జరిగితే పరిస్థితి వేరేలా ఉంటుందని కాశీబుగ్గ రూరల్ సి.ఐ శంకరరావును హెచ్చరించారు. వాహనంలో శివాజీని ఎక్కడికి తీసుకువెళ్లారో చెప్పే వరకు ధర్నా కొనసాగిస్తామని పోలీసుస్టేషన్ వద్ద నిరాహార దీక్షకు దిగారు. ఈ తరుణంలో శివాజీని పోలీసులు సోంపేటలో గల ఆయన స్వగృహంలో విడిచి పెట్టారు. ఇంటిలోకి వెళ్లలేక శివాజీ స్పృహ కోల్పోవడంతో ఇంటి వరండాలో పొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే ఆయన వెంట ఉన్న కానిస్టేబుళ్లు స్థానిక వైద్యులను రప్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇదిలా ఉండగా తాము దీక్ష చేపట్టేందుకు వేరే ప్రాంతంలో అనుమతి ఇవ్వాలని, అనుమతి ఇచ్చే వరకు కాశీబుగ్గ పోలీసు స్టేషన్ వద్ద దీక్ష చేపడతామని శిరీషా స్పష్టం చేయడంతో వేరే ప్రాంతం నుంచి దీక్ష చేసుకునేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు.

టీడీపీ కార్యకర్త అస్వస్థత :- పలాస మండలం మొదుగులపుట్టి గ్రామానికి చెందిన అవుగాన షణ్ముఖరావు దీక్ష శిబిరంలో అస్వస్థతకు గురయ్యారు. ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు ఇష్టానుసారంగా ఈడ్చుకుంటూ తీసుకువెళ్లేందుకు ప్రయత్నించగా తోపులాటలో షణ్ముఖరావుకు ఊపిరాడక అస్వస్థతకు గురయ్యారు. కొంత సమయం వరకు దీక్ష శిబిరంలో ఆయనను టీడీపీ నాయకులు కార్యకర్తలు సపర్యాలు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

అన్ని దానాల్లోను అన్నదానం గొప్పది

149వ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అన్నిదానాల్లోనూ అన్నదానం గొప్పదని, అన్నార్తుల కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ శుక్రవారం 149వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్‌లో 149వ, రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్చోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్‌ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాదిమంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 550 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ కౌన్సలర్ అంబటి లక్ష్మి రాజ్యం, రావుల గాంధీ, రఫీ, నరసింహ, కిషోర్, అప్పలరాజ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కషాయాలు తయారీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలం కుశాలపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులు కషాయాలను తయారు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది రజనీ మాట్లాడుతూ నరక పుష్పవతి అనే మహిళ రైతు బ్రహ్మాస్త్రం అనే కషాయాన్ని తయారు చేసుకున్నారని అన్నారు. బ్రహ్మాస్త్రాన్ని పంటలలో పిచికారి చేయడం వలన ఏవైనా లద్దె పురుగులను మరియు ఇతర చిన్న చిన్న పురుగులను నివారణ చేసుకోవచ్చని తెలిపారు. రైతులు ఎటువంటి ఖర్చు లేకుండా గ్రామంలో లభించే సహజ వనరులతో కషాయాలు తయారు చేసుకుని పంటలకు ఉపయోగించుకోవడం వలన తెగుళ్లు మరియు పురుగులను సమర్థవంతంగా నివారించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అమ్మాజీ, చిన్నారావు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జ్ జిల్లా కలెక్టరుగా ఎం.నవీన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టరుగా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ వ్యవహరించ నున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుత జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ స్వంత పనుల నిమిత్తం ఈ నెల 17నుండి 23వరకు సెలవుపై వెళ్లనున్నారు. ఆయన తిరిగి వచ్చేంత వరకు ఇన్ ఛార్జ్ కలెక్టరుగా విధులను సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ నిర్వహించ నున్నారు.

చోరీకి గురైన కాపర్ కాయిల్

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ ఏఈ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బల్లిపుట్టుగ, ఇద్దివానిపాలెం కాలనీ, జల్లు పుట్టుగ గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లలో ఉన్న కాపర్ కాయిల్ చోరీకి గురైందని విద్యుత్ శాఖ ఏఈ నేతాజీ కవిటి మండలం ఎస్సై కె రాముకు శుక్రవారం ఫిర్యాదు అందజేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము తెలిపారు.

కలిసి పనిచేయడం మొదలైంది

బాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ, జనసేనలు

విశాలాంధ్ర-కొత్తూరు : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ,జనసేన పార్టీలు కలిసి పనిచేస్తా యని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన నేపథ్యంలో 24 గంటల్లోనే ఆపార్టీ జనసైనికులు అధినేత ఆదేశాలను పాటించారు.శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన రిలేనిరాహార దీక్షా శిబిరంలో పాతపట్నం నియోజకవర్గం దేశం ఇంఛార్జి ,మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తితో కలిసి నియోజిక వర్గం జనసేన ఇంఛార్జి ఆ పార్టీ సిట్టింగ్ అభ్యర్థి గేదల చైతన్య కొందరు జనసైనికులు పాల్గొన్నారు.

ప్రజా కళాకారుడు మృతి

విశాలాంధ్ర-పలాస: మండలం బొడ్డపాడు గ్రామానికి చెందిన పోతనపల్లి నాగేశ్వరరావు (50) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. శ్రామికజన ఉద్యమ గీతాలకు జానపద గేయాలకు రూపకల్పన చేసి అనేక వేదికలపై వందలాది ప్రదర్శనలు ఇచ్చిన ప్రజాకళాకారుడు మృతి చెందడం బొడ్డపాడు గ్రామంలో విషాదం నెలకొంది. అనేక మంది యువ కళాకారులకు మార్గదర్శికుడుగా నాగేశ్వరరావు అనారోగ్యంనకు గురై చికిత్స పొందుతూ మృతి చెందడం ఉద్దాన గ్రామాలకు తీరని శోకం మిగిల్చింది. ఈయన బిలాయి, అండమాన్, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో తన గళం నత్యంతో ప్రదర్శనలు ఇచ్చారు. మృతునికి భార్య మహాలక్ష్మి, కుమారుడు, కుమార్తెలున్నారు. ఈయన మృతి పట్ల బొడ్డపాడు సర్పంచ్ తామాడ మధన్, మాజీ సర్పంచ్ తామాడ తిలోచనరావు, మాజీ ఎంపిటిసి మద్దిల రామారావు, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు బి.ఓంకార్, నెయ్యిల చంద్రయ్యలు సంతాపం తెలిపారు.

పోస్టల్ శాఖలో పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పోస్టల్ శాఖలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని జిడిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.నందికేశ్వరరావు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాట కార్యక్రమంలో భాగంగా కాశీబుగ్గ పోస్టాఫీసు ఎదురుగా తపాలా శాఖ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎఫ్‌పిఇ (ఎఐపిఇయు) గ్రూపు -సి యూనియన్లకు రద్దు చేసిన రికగ్నైజేషన్ వెంటనే పున:రుద్దరించాలని, బ్రాంచ్ పోస్టాఫీసులకు 8 గంటలకు పని ఉండే విధంగా ప్రణాళికలు చేసి డిపార్టుమెంటల్ ఆఫీసర్లుగా పరిగణించాలని కోరారు. జిడిఎస్ సభ్యత్వ పరిశీలన రికగ్నైజేషన్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్నారు. కమలేష్‌చంద్ర కమిటీ సానుకూల సిఫార్సు అన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాశీబుగ్గ సబ్ పోస్టుమాస్టర్ ఎస్.గురుమూర్తి నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు టి.ప్రకాశరావు, బి.తేనేశ్వరరావు, జె.రాము, పి.దివాకర్, పి.దొరబాబు, మహిళా కమిటీ నాయకురాలు చందిని పాత్రోలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపుల జంగిల్ క్లియర్ చేయాలి : టీడీపీ సీనియర్ నాయకుడు అప్పలరాజు

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: మండలంలోగల జాతీయ రహదారి హరిశ్చంద్రపురం జంక్షన్‌నుంచి చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి వెళ్ళే అర్అండ్‌బి రహదారిలో రోడ్డుకు ఇరువైపుల దట్టంగా పెరిగిన జంగిల్‌ను క్లియర్ చేయాలని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ హనుమంతు అప్పలరాజు అన్నారు. అయన శుక్రవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ జాతీయ రహదారి హరిశ్చంద్రపురం జంక్షన్‌నుంచి చిన్న హరిశ్చంద్ర పురం గ్రామానికి వెళ్ళేన రహదారిలో రోడ్డుకు ఇరువైపుల పిచ్చిమొక్కలు, ముళ్ళచెట్లు దట్టంగా పెరగడంతో ఎదురుఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక తరచు ప్రమాధాలు జరుగుతున్నాయని, ఇటీవల జరిగిన ఓ ప్రమాధంలో ఎదురుఎదురుగా వస్తున్న వాహనాలు ఒకరికి ఇకరు కనిపించక ఢీ కొన్న ప్రమాధంలో ఒకరు తీవ్రంగా గాయపడగా, ఒకరు మృతి చెందారన్నారు. ఈ విషయం పలు మార్లు సంబందిత అధికారులకు చెప్పి ఫలితం శూన్యమని అయన వాపోయారు. ముఖ్యంగా రోడ్డు మలుపుల వద్ద జంగిల్ క్లియర్ చేయకపోవడం వల్ల ప్రతీరోజు ప్రమాధాలు జరుగుతున్నాయని, రోజు ఈ రహదారి గుండా ప్రయాణించేవారికి ఈ రహదారిపై అవగాహన ఉంటుందికాని కొత్తగా ఈ రహదారిలో ప్రయాణించే ద్విచక్రవాహన దారులకు అవగాహన లేక ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక వారికి ఢీ కొని ప్రమాధాలకు గురై గాయాలపాలుఅవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైన అదికారులు స్పందించి ఈ రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను క్లియర్ చేయించి రోడ్డు ప్రమాధాలను నివారించాలని ఆయనతో పాటు వాహన దారులు కోరుతున్నారు.

జనసైనికులను నట్టేట ముంచిన పవన్ కల్యాణ్

- వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం జోనల్ ఇన్ఛార్జి చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: పవన్ కళ్యాణ్ చంద్రబాబుని కలిసి వచ్చే ఎన్నికల్లో టిడిపి తో కలిసి పోటీ చేస్తామని ప్రకటించటం పవనకల్యాణ్ అభిమానులు ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి నమ్ముకున్న జనసైనికులను ముంచినట్లేనని వైఎస్ఆర్సిపి ప్రచార్ విభాగం జోనల్ ఇన్ చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో విలేకర్లతో రవికుమార్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పార్టీ పెట్టిందే చంద్రబాబు కోసం అన్నట్లుగా 2014 లో పార్టీ పెట్టి పోటీ చేయకుండా టిడిపికి మద్దతు తెలిపి అవినీతిని ప్రశ్నిస్తానని చంద్రబాబు అవినీతి పై ఏమీ మాట్లాడకపోగా, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోవాలని 2019లో బీఎస్పీ, కమ్యూనిస్టు లతో కలసి పోటీ చేసిన పవన్ కల్యాణ్ మళ్ళీ ఇప్పుడు 2024 లో టిడిపి తో కలిసి పోటీ చేస్తామనడంలో అంతర్యం ఏమటనేది ప్రజలు అర్ధం చేసుకోవాలని రవికుమార్ అన్నారు. ఆనాడు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టి కాంగ్రెస్ లో విలీనం చేసి, చిరంజీవిని నమ్ముకున్న నాయకులు అభిమానులను నట్టేట ముంచారని, ఈ రోజు పవన్ కల్యాణ్ జనసేనను టిడిపి తో కలిపి జనసైనికులను నట్టేట ముంచారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఒక నిలకడ లేని నాయకుడని, ఎంఎల్ఏ గా గెలవకముందే టిడిపి బిజెపి కమ్యూనిస్టు లు, బిఎస్పీ మరల బిజెపి టిడిపి పార్టీలతో పొత్తులు చూస్తే ఆయన నిలకడలేని తనం అర్ధం అవుతుందని రవికుమార్ అన్నారు. పవన్ కళ్యాణ్ తల్లిని, జనసైనికులని తిట్టిన లోకేష్, బాలకృష్ణలను ప్రక్కన పెట్టుకుని టిడిపి తో కలిసి పోవటం అంటే పవన్ కళ్యాణ్ టిడిపికి ఎలా అమ్ముడు పోయాడో అర్ధం అవుతుందని వివరించారు.నీతి కబుర్లు ప్రతి సమావేశంలోనూ చెప్పే పవన్ కళ్యాణ్ చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ స్కామ్, రాజధాని నిర్మాణాలు కేసులో ఇన్కమ్ టాక్స్ నోటీసులు కు సంబంధించి ఒక్క మాట కూడా మాట్లాడక పోవటం. ఆయన లాలూచీకి నిదర్శనమని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాకులు కెప్టెన్ రామారావు, సువ్వారి మనోహర్, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరుచేసిన పింఛన్లును ప్రజాప్రతినిధులు ఈ మండలం బారువ మేజర్ పంచాయతీలో శుక్రవారం పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ సభ్యులు తడక యశోద, స్థానిక సర్పంచ్ ఎర్ర రజనీకుమారి, తడక జోగారావు, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, ఎంపీటీసీ సభ్యులు తామాడ పద్మావతి, మద్ది సునీత, భువనేశ్వర పాణిగ్రాహి, అమర లోకనాథం, కర్రి సత్యం, పోలాకి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై కేసులు ఎత్తివేయాలని ముస్లింలు ప్రార్థనలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై సిబిఐ పెట్టిన కేసులు ఎత్తివేయాలని శుక్రవారం మండలంలో గల ముస్లిం సోదరులు పాకివలస గ్రామంలో ఉన్న మసీద్‌లో షేక్‌మస్తాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు రావాలని వారు అల్లాకు వేడుకున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తమకు రంజాన్‌తోఫా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి తమకు అండగా ఉన్నారని అలాంటి వ్యక్తి ఇప్పుడు జైల్లో ఉండటం తమకు చాలా బాధగా ఉందదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు ఉన్నారు.

చట్టానికి చంద్రబాబు అతీతుడు కాదు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : చట్టానికి అందరూ సమానమని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక అతిధి కాదని, నేరం రుజువైతే తప్పక శిక్ష ఉంటుందనీ సంతబొమ్మాళి జడ్పిటిసి సభ్యుడు పాల వసంతరెడ్డి పేర్కొన్నారు. సంతబొమ్మాళి మండలం హనుమంతునాయుడుపేట వైకాపా కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. 14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రాష్ట్రనికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో చంద్రబాబు ఏ1 ముద్దాయి అని, వీటి భాగ్యస్వామ్యులైన అప్పటి తెదేపా నేతలు మరికొందరు త్వరలో అరెస్ట్ అవుతారని అన్నారు. ఉజ్వల భవిష్యత్ ఉన్న పవన్ కళ్యాణ్ ప్యాకేజీలు కోసం చంద్రబాబు మాయలో పడవద్దని హితువు పలికారు. ఎన్ని పార్టీ లు జతకట్టి వచ్చిన 2024 లో వైకాపా విజయం తథ్యంమని ,ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతో చెల్లెళ్ళు

కలిసిన ఏం.ఎల్.ఏలు శాంతి, కళావతిలు

విశాలాంధ్ర-కొత్తూరు : విజయనగరంలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డిని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి,పాలకొండ ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతిలు మర్యాదపూర్వకంగా కలిశారు నియోజిక వర్గంలోని ముఖ్య సమస్యలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఇక్కడ మీడియాకు ఎమ్మెల్యే శాంతి కార్యాలయం ప్రకటన ఇచ్చింది.

రైతు ఉత్పత్తుల నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస: రైతు ఉత్పత్తులు కంపెనీలు ఏర్పాటు అయితే మార్కెటింగ్ మరియు వస్తువు విలువ ఆధారిత అభివృద్ధి జరుగుతుందని జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ నాబార్డ్ తుపాకుల నాగార్జున అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు ఉత్పత్తులు కంపెనీలో పరిస్థితి, కాలంలో ఎంతో అవసరం ఉందని సమిష్టిగా మార్కెటింగ్ మరియు విలువ ఆధారిత శిక్షణ ద్వారా అభివృద్ధి చేయాలని తెలిపారు. సీతంపేట మండలంలో గజ్జలి నౌగడ పొల్ల గ్రామాల్లో ఆర్ఫ్ సంస్థ మరియు నాబార్డ్ సహకారంతో ఏర్పాటుచేసిన రైతు ఉత్పత్తులు కంపెనీలో సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ నుండి ట్రైనీ టీం సభ్యులు కె వినయ్, అక్షయ్ వర్ధన్, ప్రెగ్నల్ గుల్వని రైతు ఉత్పత్తిదారులు కార్యక్రమాలలో సందర్శించారు. ముఖ్యంగా రైతు ఉత్పద్దాలు ఏర్పాటు చేసిన మన్యం సహజ ఎఫ్ పిఓ మా తోట వన సహజ ఎఫ్ పి ఓ వన సహజ ఎఫ్ పి ఓ ఆదివాసి సహజ మహిళ ఎఫ్ పి ఓ ఏర్పాటు జరిగిన కలెక్షన్ సెంటర్లో కొండ చీపుర్లు జీడి పసుపులను మరియు పైనాపిల్ తో జాము వస్తువు విలువ దారిత అభివృద్ధి కార్యక్రమాలలో రైతులతో సమావేశాల్లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా నూక సన్యాసిరావు డైరెక్టర్ ఆర్ఫ్ సంస్థ వారు మాట్లాడుతూ భవిష్యత్తు కాలంలో రైతు ఉత్పత్తి కంపెనీ ఏర్పాటు చేయడం మార్కెటింగ్ మరియు ప్రాసెసింగ్ యూనిట్లు రైతులకు శిక్షణ ఇవ్వడం ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకునే సేంద్రియ వ్యవసాయ పద్ధతిగా సమీకృత వ్యవసాయ విధానం ద్వారా అభివృద్ధి చేయాలనే రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో శిక్షణ కార్యక్రమాలు ఇప్పించి మరింత ముందు తీసుకొని రావాలని కృషి చేస్తున్న తెలిపారు. ఇందులో భాగంగా మేకలలో వెదురు బొమ్మలు తయారీ కేంద్రం వెళ్లి అక్కడ రైతులతో సమావేశంలో పాల్గొన్నారు. మండల వాటర్ షెడ్ ద్వారా ఏర్పాటైన చెరువులలో చేపలు పంపకాన్ని గట్లపై కూరగాయలు సాగు పైన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పద్దాల కంపెనీ డైరెక్టర్లు మరియు ఆర్ఫ్ కోఆర్డినేటర్ ఎన్ అనూప్ మరియు సీఈఓ రైతులు పాల్గొన్నారు.

నందిగాంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరాహార దీక్ష

విశాలాంధ్ర-నందిగాం: మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, శుక్రవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నందిగాంలో జరిగిన ఈ కార్యక్రమం, టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సీఎం జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, మల్ల బాలకృష్ణ, బోయన రమేష్, బగాది శేషగిరిరావు, యలమల కామేశ్వరరావు, జీరూ బీమరారావు, యలమల విజయలక్ష్మి, మదన్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్, బ్యాట్మింటన్ సెలక్షన్

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి నియోజకవర్గం స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం ఇండోర్ (ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో) బాల్ బ్యాడ్మింటన్, బ్యాట్మింటన్ సెలక్షన్స్ బాలురు మరియు బాలికలు అండర్-14, 17 ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. ఈ సెలెక్షన్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి నాగభూషణ్ ప్రారంభించారు. టెక్కలి, నందిగాం, కోటబొమ్మాళి సంతబొమ్మాళి మండలాలు నుండి సుమారు 80 మంది బ్యాడ్మింటన్, 140 మంది బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు 45 స్కూల్ నుండి హాజరైయ్యారని, 20 నుండి 28 మంది క్రీడాకారులకు జిల్లా స్కూల్ గేమ్స్ కు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ హెడ్మాస్టర్ రోణంకి శ్రీనివాస్, టెక్కలి నియోజవర్గం ఇన్చార్జ్ బాడాన. నారాయణరావు, నాలుగు మండలాల ఇన్చార్జి కే.కే. రామిరెడ్డి, జి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, సిహెచ్. వాసుదేవరావు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రకాష్, రమేష్, జగ్గమ్మ, ఆదిశేషు, సూర్యం, బసవరాజు, విజయ్, జగదీష్, మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన దువ్వాడ వాణి

విశాలాంధ్ర-టెక్కలి : రాష్ట్రవ్యాప్తంగా ఎన్నడూ లేని విధంగా శుక్రవారం విజయనగరం నుంచి 5 మెడికల్ కాలేజ్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా టెక్కలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దువ్వాడ వాణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గం లోని పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని వీలైన తొందర్లో సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

రాజీవ్ గాంధీ యూనివర్సిటీలో సివిల్ ఇంజనీర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం - శ్రీకాకుళం ప్రాంగణం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన సందర్భంగా జాతీయ ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్. పెద్దాడ జగదీశ్వరరావు మాట్లాడుతూ నేడు జాతీయ స్థాయిలో ఇంజనీర్ల బృందం పెద్ద పెద్ద ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిర్మాణం జరగటానికి విశ్వేశ్వరయ్య కృషి శ్లాఘనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ సుధాకర్ బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్.మోహన్ కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ డా. అసిరినాయుడు, వెల్ఫేర్ డీన్. గేదెల రవి ఎన్ ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డా. పి. ముకుందరావు, పివోలు డా.వి.సింహాచలం, డా. జి.ఈశ్వరరావు, డా.ఆర్. శ్రీనివాసరావు, మల్లీశ్వరి, సివిల్ అధికారులు తేజ్ కిరణ్, సురేష్, వాలంటీర్లు పాల్గొన్నారు.

కళ్లను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-పలాస : విద్యార్థులు తమ కళ్లను కాపాడుకోవాలని, విద్యార్థి దశలో కంటి సమస్యలను గుర్తించి అవసరమైన వారికి ప్రభుత్వం ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తుందని కంటి వైద్యులు రోణంకి వెంకటరమణ అన్నారు. శుక్రవారం డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం కార్యక్రమంలో భాగంగా మండలం బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో 261 మందికి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 23 మందికి దృష్టిలోపం ఉందని, వీరికి కళ్లద్దాల కోసం సిపార్సు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.వీర్రాజు, ఎస్.పార్వతి, గ్రామ ఆరోగ్య కార్యదర్శి టి.ఆదిలక్ష్మీ, ఆశా, ఎం.జ్యోతి, ఎస్.అన్నపూర్ణ, వై.హేమలతలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూరియా కొరత సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస మండలంలో రైతులకు యూరియా కొరత ఉందని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని మండలం చినంచల ఎంపిటిసి బి.దుర్యోధన అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరత వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సాధ్యమైంత త్వరగా రైతులకు యూరియా అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జాయింట్ కలెక్టర్ నవీన్ సానుకూలంగా స్పందించారని, సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయనతో పాటు మాజీ ఎంపిటిసి గౌడు మోహనరావు, రైతులు ఉన్నారు.

మండల విస్తరణ అధికారిగా రామారావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ విస్తరణ అదికారి (ఈవోపీఆర్‌డీ) గా బొడ్డేపల్లి రామారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన టెక్కలి మేజరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారిగా పని చేస్తూ పదోన్నతిపై కోటబొమ్మాళి మండల పరిషత్ ఈవోపీఆర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈయన స్థానిక ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్‌కు ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే మండల సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది నూతనగా ఈవోపీఆర్‌డీగా బాధ్యతలు స్వీకరించిన రామారావు కు దుశ్వాలవతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామారావుకు పలువురు అధికారులు, ప్రజాపత్రినిధులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు చైతన్య, క్రిష్ణారావు, తదితరులు ఉన్నారు.

తెంబ వాసుదేవుకు ఘన నివాళి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలంలో ఇన్‌చార్జ్ ఈఓపిఆర్‌డిగా పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందిన తెంబ వాసుదేవరావుకు పలాసపురం గ్రామస్తులు ఘన నివాళులు అర్పించారు. సర్పంచ్ తడక జోగారావు, జెడ్పీటీసీ తడక యశోద శుక్రవారం తెంబ వాసుదేవరావు సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించి వాసుదేవరావు సేవలను గుర్తు చేశారు.

అగ్రిగోల్డ్ బాధితుల నిరసన

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం ఉప్పలాం గ్రామంలో అగ్రిగోల్డ్ బాధితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అగ్రిగోల్డ్ చెల్లింపుల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తూ నిరాశ చెందిన బాధితులంతా కలిసికట్టుగా పోరాడుతున్న సందర్భంలో ప్రభుత్వం బాధితుల పట్ల ఉక్కు పాదం మోపడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ మేరకు పోరాట కమిటీ అధ్యక్షురాలు ఆరేలమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో మహిళలంతా కలిసి నిరసన ర్యాలీ చేపట్టారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాల్సి పోయి వారి పట్ల జాలి చూపించాల్సింది పోయి దొంగల్లా, రౌడీల్లా, గుండాల్లా భావించి ఎక్కడికక్కడ అరెస్టులు చేయించి అణగదొక్కడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.

చవితి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్ఐ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వినాయక చవితిని పురస్కరించుకొని నిర్వాహకులు నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై షేక్ మహ్మద్‌అలీ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, పర్యావరణానికి ముప్పు లేకుండా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిర్వాహకులు శిబిరాలకు సంబందించిన ఏర్పాట్ల పై పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి ఎస్‌హెచ్‌ఓ ఇచ్చే గుర్తింపు కార్డులు ధరించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో శిబిరాలు ఏర్పాటు చేసే సమయంలో ఆ స్థల యజమానులకు అనుమతి తీసుకోవాలని చెప్పారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు చేసుకోవటానికి ముందుగా మీ సేవ ద్వారా అర్జీ పెట్టిడి.ఎస్.పి వారి అనుమతి పత్రంలో ఉన్నా సూచనలు తప్పక పాటించాలన్నారు. అలాగే గ్రామం నుంచి ఎలాంటి పిర్యాదులు లేకుండా చూడాలన్నారు. నిమజ్జనం తేదీ, రూట్ పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నిమజ్జనం సమయంలో మద్యం సేవిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నానో యూరియాతో అధిక ప్రయోజనాలు

విశాలాంధ్ర-సోంపేట : వరిపైరుకు అవసరమైన నత్రజనిని యూరియా రూపంలో చల్లడం కంటే నానో యూరియా వాడకం ద్వారా అధిక ప్రయోజనాలు ఉంటాయని మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి అన్నారు. ఈ మండలం కర్తలిపాలెం గ్రామంలో నానో యూరియా పిచికారి ప్రదర్శన నిర్వహించారు. యూరియా వాడకం ద్వారా నత్రజని వృధా ఎక్కువగా ఉంటుందని నానో యూరియా వాడకం ద్వారా వృధా తక్కువగా ఉండి పంట పెరుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు. నేలలో చల్లే యూరియా 5 రోజుల వరకు మాత్రమే పని చేస్తే పిచికారి చేసిన యూరియా పది రోజుల వరకు నిలకడగా నత్రజని అందిస్తుందని అన్నారు. లీటరు నీటికి 5 మిల్లీలీటర్లు సరిపోతుందని, ఒక ఎకరాకు అర లీటరు ద్రావణం సరిపోతుందని అన్నారు. ఖర్చు తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు గోకర్ల కుమారి, గార షన్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

సభ్యులు పూర్తి వివరాలను తెలియజేయాలి

- జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక

- అందరికి ఉపయోగపడే విషయాలపై దృష్టి సారించాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: సభ్యులు ఏదైనా సమస్యను తెలియజేసినపుడు పూర్తి స్థాయి వివరాలతో తెలియజేయాలని ఎస్పీ జి.ఆర్. రాధిక సభ్యులకు స్పష్టం చేశారు. అందరికీ ఉపయోగపడే విషయాలపై సభ్యులు దృష్టి సారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ సభ్యులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టీ. అంటరానితనం పై జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వై. విశ్వమోహన్ రెడ్డి మాట్లాడుతూ గత సమావేశంలోని అంశాలను సభ్యులకు పంపినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు బోసు మన్మధరావు మాట్లాడుతూ మాదిగ లకు సంబంధించి కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ స్టేట్ కమిటీ నుండి సంబంధిత ఫారాలతో పంపాలన్నారు. అంపోలు గ్రామం వద్ద ఎస్సీలకు పట్టాలు పంపిణీ చేయాలని కె. వేణు చెప్పగా ఎవరికైనా గృహాలు కావాలంటే జగనన్న కాలనీలలో ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామని జెసి చెప్పారు. సభ్యులు చిరంజీవి మాట్లాడుతూ టెక్కలి మండలంలో భూములు విషయమై చెప్పగా భూములకు సంబంధించి విచారణ చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో పరిశుభ్రత సరిగా లేదని సభ్యులు చిరంజీవి చెప్పగా శానిటేషన్ సరిగా వుండేటట్లు చూడాలని ఉప సంచాలకులను జెసి ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, అదనపు ఎస్పీ తిప్పేస్వామి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వై. విశ్వమోహన్ రెడ్డి, ఆర్డీవోలు సీతారామమూర్తి, బి. శాంతి, ఎపిపి ఎం. మల్లేశ్వరరావు, డియస్పీ డి. విజయ్ కుమార్, టెక్కలి డియస్పీలు డి. బాలచంద్రరెడ్డి, కమిటీ సభ్యులు ఆర్. రామారావు, బోసు మన్మధరావు, కె. వేణు, వెలుగు అసోషియేషన్, వి. సంజీవరావు, డిసిఆర్బి ఇన్ స్పెక్టర్ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు అంపైర్‌గా తుంగాన శరత్

విశాలాంధ్ర-కవిటి : కవిటి ఉషోదయ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యుడు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు చేపడుతున్న తుంగాన శరత్ జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు అంపైర్‌గా ఎంపికైనట్లు జిల్లా బ్యాట్మింటన్ ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది తమరాల జయరామ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ నెల 15వ తేది నుండి 19వ తేదీ వరకు హైదరాబాద్ లోని గుత్తా జ్వాలా ఇండోర్ స్టేడియంలో జరగనున్న జాతీయస్థాయి అండర్ 15,17 బ్యాడ్మింటన్ బాల,బాలికల పోటీలకు అంపైర్‌గా వ్యవహరించుటకు రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోషియేషన్ నుండి ఉత్తర్వులు అందినట్లు అయన తెలిపారు.శరత్ ఎంపికకు కృషి చేసిన జిల్లా బ్యాడ్మింటన్ అసోషియేషన్ అధ్యక్షులు కిల్లం శెట్టి సాగర్,కార్యదర్శి మెట్ట అశోక్,సీఈవో సంపతిరావు సూరిబాబు, సీనియర్ ఉపాధ్యక్షుడు ఖైరి దామోదర్ ఇతర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు,ఉషోదయ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు బెందాళం చిట్టి బాబు, అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్,కార్యదర్శి పి వెంకటరావు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు బెందాళం రమేష్,మాజీ సర్పంచ్లు ఆరంగి మధు, బెందాళం వెంకటేశ్వరరావు, ఉషోదయి మాజీ అధ్యక్షులు అరంగి రాజు,పొల్లాయి లక్షణమూర్తి, బెందాళం రంగారావు, బెందాళం బాల బాస్కరరావు, ఎం.నాగేశ్వరరావు బ్యాడ్మింటన్ కార్యవర్గ సభ్యులు ఎం ప్రసాద్, ఈశ్వరరావు, శరత్‌కు అభినందనలు తెలియజేశారు.

అంగన్వాడీ కేంద్రాలను శాంతిశ్రీ సందర్శన

విశాలాంధ్ర-టెక్కలి : ప్రభుత్వం వారి ఉత్తర్వులమేరకు అంగన్వాడీ కేంద్రాల సందర్శనలో భాగంగా జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమం మరియు సాధికారత అధికారిణి బి.శాంతిశ్రీ టెక్కలి ప్రాజెక్టులోగల కుమ్మరి వీధి మరియు చాకిపల్లి 2 అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా సంద ర్శించారు, కేంద్రం నందు పౌష్టికాహారంను టి హెచ్ ఆర్ రూపంలో ఫేజ్-2 పంపిణీని పర్యవేక్షించడం జరిగిందని, నాడు-నేడులో భాగంగా నిర్మాణంలో ఉన్న తెలుగు విశ్వ బ్రాహ్మణ వీధి శాటిలైట్ అంగన్వాడీ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. తల్లులతో వారు తీసుకోవలసిన పోషకాహారం, తల్లిపాలు యొక్క ఆవశ్యకత మరియు వ్యాధినిరోధక టీకాలపై అవగాహన కల్పించారు. స్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా టెక్కలి ప్రాజెక్టు కార్యాలయం నందు సిడిపిఓ, సిబ్బందితో సమావేశం నిర్వహించారు, ఇందులో భాగంగా బరువు తక్కువగా ఉన్న పిల్లల్ని సాధారణ స్థితికి తీసుకు వచ్చే విధంగా మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని పెద్ద మెళియా పుట్టుగ జిల్లా పరిషత్ ఒరియా ఉన్నత పాఠశాల నందు శుక్రవారం బదిలీ అయినా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఉమా మహాపాత్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంఈఓ ధనుంజయ మజ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బదిలీన ఉపాధ్యాయులు సిహెచ్ తిరుమలరావు,ప్రదీప్ గౌడ్, మూల మల్లేశ్వరరావు,చింటూ బుచ్చన్న తదితరులను ఎంఈఓ ధనుంజయ మజ్జి, ఉపాధ్యాయ సిబ్బంది చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు వారి సేవలు గురించి వారు అభ్యసన ప్రక్రియ గురించి ఈ పాఠశాలలో పొందిన అనుభూతులను తెలియజేశారు.అలాగే విద్యార్థులకు మంచి భవిష్యత్ రాణించాలంటే ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా విని అవపోషణ చేసుకొని మంచి ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాతృభూమి రుణం తీర్చుకుంటా : మంత్రి డాక్టర్ అప్పలరాజు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: ప్రజల ఆదరణ, అభిమానం జన్మజన్మలకు గుర్తించు కుంటానని... అభివృద్ధి చేయడం ద్వారా మాతృభూమి రుణం తీర్చుకుంటానని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం మంత్రి అప్పలరాజు స్వగ్రామం దేవునల్తాడలో స్థానిక సర్పంచ్ తేరిపల్లి వరదరాజులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఆదరాభిమానాలతో రాష్ట్ర మంత్రి గా సేవలు అందిస్తున్నానని అన్నారు. ఇక్కడ పుట్టాను, ఇక్కడే పెరిగాను మీ అవసరాలు కోసం అడిగే హక్కు,స్వేచ్ఛ మీకు పూర్తిగా ఉంటాయని అన్నారు. గత ప్రభుత్వాలకు జగనన్న ప్రభుత్వానికి తేడా గమనించాలని అన్నారు. అందరికీ అన్నీ ఇవ్వాలనే జగన్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. పారదర్శక పాలనకు జగన్ ప్రభుత్వం పెట్టింది పేరు అన్నారు. గతంలో చంద్రబాబు పాలనలో సంక్షేమ కార్యక్రమం ప్రజలకు చేరాలంటే జన్మభూమి కమిటీ లను ప్రసన్నం చేసుకొని ముడుపులు అందిస్తే సంక్షేమం అందేది అని విమర్శించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికే సంక్షేమ కార్యక్రమాలు చేరే విధంగా పాలన చేస్తున్నారు అన్నారు. జగనన్న హెల్త్ క్లినిక్ ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది అన్నారు. వైసీపీ నాలుగున్నర సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసామన్నారు. కిడ్నీ వ్యాధి బాధితుల కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలకు రూ. 700 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు ఇంటింటికి అందించే పథకానికి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెలలోనే ప్రారంభోత్సవం ఉంటుందని చెప్పారు. అంతకుముందు మహిళలు పెద్ద ఎత్తున మంత్రి అప్పలరాజుకు స్వాగతం పలికారు. విలేజ్ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, వైసీపీ అధ్యక్షుడు పి. గురయ్యానాయుడు, తహసీల్దార్ బి. అప్పలస్వామి, ఎంపీడీఓ సిహెచ్. ఈశ్వరమ్మ, ఎంపీటీసీ లు వెంకయ్య, బాలక శ్రీను, సర్పంచ్ లు అట్టాడ గోపి, దున్న బాలరాజు, మామిడి భాస్కరరావు, పిట్ట గీత, చింత రాజు, తుంగాన సుశీల, అంబటి శ్రీను పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అరెస్టులు : ఎమ్మెల్యే బెందాళం అశోక్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో వై.సి.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తీరును పూర్తి స్థాయిలో ప్రజలు గమనించారని, రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో చేపట్టిన నిరసన దీక్ష మూడవ రోజుకు చేరుకుంది. పాత బస్టాండ్ వద్ద శుక్రవారం కవిటి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాజీ జడ్పిటిసిలు పొందల కృష్ణారావు, బెందాళం రమేష్, సంతోష్ పట్నాయక్, మండల తెదేపా అధ్యక్షులు మణి చంద్రప్రకాష్, రంగా రౌల్లో, బార్ల చిన్నబాబు, లోళ్ల శ్రీనివాస రావు, బెందాళం తిరుమల రావు, కడియాల వెంకట్రావు, పుల్లట సంతోష్, కోరాడ లక్ష్మీ, భాపన కామేష్ తదితరులు పూర్తి స్థాయిలో నిరసన దీక్షలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ నాయకును అన్యాయంగా అక్రమంగా నిర్బందించి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి లబ్ధి పొందాలనుకుంటున్న కుటిల యత్నాలను అన్ని చోట్ల కార్యకర్తలు భగ్నం చేసారని, పోలీసులు అక్రమంగా ఇళ్ళలోకి చొరబడి నిర్బంధాలకు పాల్పడిన అంశాన్ని యావత్ రాష్ట్ర గమనించిందని, ప్రపంచ పటంలో ఐ.టి పార్కు, దూరదృష్టితో చేసిన పలు అంశాలను నిలిపిన సామర్ధ్యం కల్గిన, వయసు మీరిన నాయకునిపై కక్ష సాధింపుకు తగిన మూల్యాన్ని ముఖ్యమంత్రి, వై.సి.పి చెల్లించుకోక తప్పదని అన్నారు. ఆందోళన చెందుతున్నారని, ఖచ్చితంగా గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావు, పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, బత్తిన క్రిష్ణయ్య, మురపాల ధర్మా, కాళ్ళ దిలీప్, పత్రి తవిటయ్య, కాళ్ళ జయదేవ్, ఎమ్డీ జిలానీ తోడుగా నిలిచారు.

ప్రతీ ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఎప్పటికప్పుడు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణంలో బెల్లుపడ కాలనీ-2, తురక వీధి సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ పరపటి మంజులత తదితరులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైయిర్‌పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేకమైనదని, ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీపడకుండా ఉచితంగా వైద్యం ఇంటి వద్దకే తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని శ్లాఘించారు. వాలంటీర్లు తమ క్లస్టర్‌లో ఉన్న ప్రతీ ఇంటికి వెళ్లి 15 నుండి 20 నిమిషాలు కేటాయించి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా ఇచ్చిన ఆరోగ్య సేవలు గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, వాళ్ళ ఆరోగ్య పరిస్థితి కనుక్కోని ఏ.ఎన్.ఎంలకు, సచివాలయ ఆరోగ్య కార్యదర్శులకు వివరాలు ఇవ్వాలని చెప్పారు. వైద్య సిబ్బంది వచ్చే సమయానికి ఇంట్లో సభ్యులు అందరూ ఉంటే వాళ్ళ ఆరోగ్య పరిస్థితి గమనించి తగిన టెస్టులు చేయడం, షెడ్యూల్ ప్రకారం ఆరోగ్య సురక్ష క్యాంప్‌లో మెడికల్ ఆఫీసర్స్ ద్వారా ట్రీట్మెంట్ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోనేల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ సుజాత, 11, 5వార్డుల వై.సి.పి ఇన్‌చార్జిలు షఫీ, కిరణ్ కుమార్ బెహరా, మండల కో-ఆర్డినేటర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించాలి

నగరపాలక సంస్థ కమిషనర్‌ని కోరిన యునియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీవిత భీమా (ఎల్.ఐ.సి.)ను ఏర్పాటు చేయాలని, నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేషును ఏపీ మున్సిపల్ వర్కర్స్ యునియన్ (ఏఐటీయూసీ అనుబంధం) శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మాడుగుల రాఘవ, కళ్యాణి అప్పలరాజు కొరారు. ఈ మేరకు శ్రీకాకుళం నగరంలోని నగర మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ చల్లా ఓబులేషును కలిసి వినతిపత్రం ఇచ్చారు. నగరపాలక సంస్థలో పబ్లిక్ హెల్త్ విభాగములో అవుట్ సోర్సింగ్ సిబ్బంది సుమారుగా 700 మంది విధులు నిర్వర్తిస్తున్నారని, ఇందులో చాలా మంది అనారోగ్య పరమైన సమస్యలతోనూ, ప్రమాదాలకు గురికావడంతో పాటు ఇతర కారణాలతో మరణించిన కార్మికుల కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురౌతున్నాయని తెలిపారు. అనారోగ్యముతో ఆసుపత్రి పాలైన వారు ఖర్చులు కూడా భరించలేని దుస్థితిలో ఉంటూ వైద్య సహాయం అందక,విధులుకు హాజరుకాలేని పరిస్థితి నెలకొంటుందని , జీతం లేక వారి కుటుంబాలకు ఎటువంటి ఆర్థిక సహాయం అందక ఆర్థికపరమైన ఇబ్బందులకు లోనౌవుతున్నారని వివరించారు . ఇటువంటి సమస్యలు నుండి వారిని ఆదుకోవడానికి ప్రభుత్వంచే గుర్తింపు పొందిన భీమా సంస్థలలో భాగంగా ఎల్.ఐ.సి. లేదా ఇతర భీమా సంస్థలు ద్వారా కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు, కార్మికుల తరుపు నుండి ప్రీమియం చెల్లింపునకు శ్రీకాకుళం నగరపాలక సంస్థవారు బాధ్యత తీసుకొని ఏర్పాట్లు చేయించి కార్మికుల కుటుంబాలకు ఆర్థికపరమైన ఇబ్బందులను అధికమించేదంకు తగు చర్యలు తీసుకోవాలని వినమ్ర పూర్వకంగా వినతిపత్రం సమర్పించి కోరారు. వినతిపత్రం పై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శ్రీకాకుళం నగర పాలక కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు కొమర భాస్కరరావు, గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, ఆర్గనైజర్ సెక్రెటరీ రామ వాస గణేష్, వైస్ ప్రెసిడెంట్ అరుగుల రాంబాబు, కోశాదిపతి కోలావతి కళ్యాణ రామచంద్రరావు,పెద్దమనిరేంద్ర కుమార్ తదితరులు ఉన్నారు.

కుల ధృవీకరణ పత్రాల సమస్యపై వినతి

విశాలాంధ్ర- కవిటి : నియోజకవర్గంలోని ఎక్కువగా బెంతో ఒరియా కులస్తులు ఉన్నారని, ప్రభుత్వం తమ సమస్య తీవ్రతను గమనించాల్సిన అవసరం ఉదని ఆ కులస్థులు శుక్రవారం వై.సి.పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిరియా సాయిరాజ్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్ లేక తమ పిల్లలు ఎం.సెట్, ఏ.పి సెట్, పాలిసెట్ వంటి పరీక్షలకు హాజరు కాలేక సరైన చదువులు లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యదీవెన, వసతి దీవెన లాంటి అనేక సంక్షేమ పథకాలు కూడా రాకపోవడం శోచనీయమని తెలిపారు. ఈ విషయాలను తమ కుల పెద్దలు, యువత తెలియ జేయడం తో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి మాట్లాడి సమస్యను పరిష్కరించి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ వచ్చేటట్టుగా కృషి చేసినందుకు శ్రీకాకుళం జిల్లా బెంతో ఒరియా సంఘం తరఫున పిరియా సాయిరాజ్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. శాశ్వతంగా తమ కులానికి సంబంధిఇంచిన కుల ధృవీకరణపత్రాల జారీ అంశాన్ని కూడా పరిష్కరించాలని విన్నవించారు. బెంతో ఒరియా సంఘ అధ్యక్షులు శ్యాం సుందర్ పురియ, ఉపాధ్యక్షులు నీలంబార్ బిసాయి, మోహన్ సాహు, కార్యదర్శి శివ బిసాయి, ట్రెజరర్ గంగాధర్ సాహు, మాజీ ఏ.ఎం.సి మాజీ వైస్ ఛైర్మన్ రజని కుమార్ దోలాయి, పి.ఏ.సి.ఎస్. అధ్యక్షులు దేవరాజ్ సాహు, మోహన్ కుమార్ మజ్జి, బిసాయి బృందావన్, సంతోష్ కుమార్ సాహు, రాజేష్ కుమార్ దోలాయి, జయరాం సాహు తదితరులు సాయిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపి, సమస్యను పరిష్కరించాలని కోరిన వారిలో ఉన్నారు.

అరబిందో ఫార్మా 2,500 మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర-రణస్థలం: పచ్చ దనాన్ని పెంచుదాం - కాపాడుదాం అనే నినాదం తో అరోబెందో ఫార్మా ఫౌండేషన్ వారి ఆధ్వర్యములో ఆనందపురం నుంచి రణస్థలం వెళుతున్న జాతీయ రహదారి 16 వద్ద 2,500 వివిధ రకాల మొక్కలను సామాజిక బాధ్యతలో భాగంగా అశోక్ బిల్డకాన్ లిమిటెడ్ కంపెనీ వారికి అరబిందో కంపెనీవారికి అరబిందో ప్రతినిధులు శుక్రవారం అందజేశారు.

బీఆర్‌ఏయు అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అభివృద్ధికి సహకరించాలని విజయనగరం పర్యటనకు విచ్చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డిని శుక్రవారం కలిసి విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు కోరారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ వర్సిటీలో నూతనంగా నిర్మించిన బాలుర హాస్టల్ ప్రారంభానికి ఆహ్వానించమన్నారు. బిఆర్‌ఏయూకు 109 రెగ్యులర్ అధ్యాపక పోస్టులు మంజూరు చేయడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎంకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు

జనసేన సంఘీభావం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తెలుగుదేశం పార్టీ కేంద్ర అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులను జనసేన పార్టీ ఇన్‌ఛార్జి దాసరి రాజు తదితరులు కలిసి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేసారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు చెడుకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో అండగా ఉంటామని చెప్పారు. భవిష్యత్ కార్యాచరణ మేరకు అధికార పార్టీని నిరోధించడ అందరి బాధ్యత అని, ప్రజలు మేల్కొవాలని ఈ సందర్భంగా దాసరి రాజు అన్నారు.

రిలే నిరాహార దీక్షకు పలువురు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-జలుమూరు : మండల టిడిపి నాయకులు కార్యకర్తలు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గురువారం మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ టిడిపిని దెబ్బతీసేందుకే అవినీతి ఆరోపణలు చంద్రబాబు నాయుడు మీద కల్పించారని నినాదాలు చేశారు. చంద్రబాబు హయాంలోనే అత్యధికంగా ఉద్యోగాల భర్తీ, నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు జరిగాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.

250 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి 250మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపారు. ప్రిన్సిపల్ రబీన్‌కుమార్ పాఢి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించిన వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు జరిపించుకోవాలని సూచించారు. అధ్యాపకకులు సంతోష్‌కుమార్, సీతమ్మ, ఈశ్వర రావు, శివకుమార్, లోకేష్, వరప్రసాద్, త్రిపాఠి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధిలో ముందంజ

- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర -సారవకోట/జలుమూరు: సీఎంగా వైఎస్ జగన్మోహనరెడ్డి బాధ్యతలు చేపట్టిననాటి నుంచీ నేటివరకూ రాష్ట్రం గిరిజనాభివృద్ధిలో ముందంజలో ఉందని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాస కృష్ణదాస్ తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకోడానికి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ నేతృత్వంలో సీతంపేట ఐటిడిఏ పీఓ కల్పన కుమారితో కలిసి గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా 67 గ్రామాలకు చెందిన గిరిజసులు వచ్చి వారి వారి గ్రామ సమస్యలను ఐటిడిఏ పీఓ కల్పన కుమారితో విన్నవించుకున్నారు. గిరిజన గ్రామాలకు రోడ్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు, కొండ భూములకు పట్టాలకు వీలు కల్పించాలని గిరిజన ప్రజలు కోరారు. గిరిజన గ్రామ ప్రజల సమస్యలను ఐటిడిఏ పీఓ కల్పన కుమారి అధికారులతో కలిసి ఫైల్ చేశారు. గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసమే ఐటిడిఏ ఉందని, జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి గిరిజన గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఆమె స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ గిరిజన గ్రామాలతో ముఖాముఖి కార్యక్రమానికి బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, జెడ్పీటీసీ వరుదు నాగేశ్వరమ్మ, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ స్పోర్ట్స్ కోటాలో అక్షయకి మెడికల్ సీట్

- గుంటూరు మెడికల్ కాలేజీలో సీటు కేటాయింపు

- హర్షం వ్యక్తం చేస్తున్న శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ఫెన్సింగ్ క్రీడలో రాణించిన జిల్లాకి చెందిన గురుగుబెల్లి అక్షయకి స్పోర్ట్స్ కోటాలో మెడికల్ సీటు వరించింది. గుంటూరు మెడికల్ కాలేజీలో సీటు దక్కించుకుంది. 2023-24 విద్యా సంవత్సరానికి సంబందించి డా .వైఎస్ఆర్ హెల్త్ యూనివర్శిటీ రెండవ విడత సీట్ల కేటాయింపు జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో ఫెన్సింగ్ క్రీడలో రాణించిన గురుగుబెల్లి అక్షయకి గుంటూరు మెడికల్ కళాశాలలో సీటు కేటాయించారు. శ్రీకాకుళం జిల్లాకి చెందిన గురుగుబెల్లి అక్షయ గత కొన్నేళ్ళుగా ఫెన్సింగ్ క్రీడలో టౌన్ హాల్ కేంద్రంగా ఎన్ఐఎస్ కోచ్ జోగిపాటి వంశీ శిక్షణలో శిక్షణను పొందింది. జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీల్లోనే కాకుండా రాష్ట్ర స్థాయిలోని వివిధ విభాగాలలో జరిగిన పోటీల్లో కూడా పాల్గొని సత్తా చాటాంది. పలుమార్లు జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకి ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపికై అక్కడి పోటీలలో కూడా పాల్గొంది. శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అక్షయను అన్ని విదాలుగా ప్రోత్సహించింది. గురుగుబెల్లి అక్షయ తండ్రి గురుగుబెల్లి ప్రసాద్ ప్రస్తుతం కళింగపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ లో పి.సిగా పనిచేస్తుండగా తల్లి చీపురుపల్లి మండలం మెట్టపల్లి హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. అక్షయను తల్లితండ్రులు ఇద్దరూ కూడా స్పోర్ట్ లో రాణించాలని అన్ని విదాలుగా సహాయసహకారాలను అందజేశారు. ఫెన్సింగ్ క్రీడలో రాణించిన గురుగుబెల్లి అక్షయకి స్పోర్ట్స్ కోటాలో మెడికల్ సీటు దక్కడం పట్ల శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు వైశ్యరాజు మోహన్, బలభద్రుని రాజా, గిడుతూరి వెంకటేశ్వరరావు, ఎం.సుధీర్ వర్మ, సంపతిరావు నాయుడు, బెవర జ్యోతి ప్రసాద్, జామి కిరణ్ డి.భవానీ, ఎన్ ఐఎస్ కోచ్ జోగిపాటి వంశీ తదితరులంతా కూడా హర్షం వ్యక్తం చేశారు.

251వ రోజు గడపగడపలో మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి : గడప గడప ప్రభుత్వ కార్యక్రమంలో కవిటి మండలంలో ఇచ్చాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ప్రభుత్వ పథకాలకోసం వివరిస్తూ లబ్ధిదారుల పొందిన పథకాల వివరాలు వివరిస్తూ తనదైన శైలిలో 251వ రోజున దూసుకుపోతున్నారు. ఈ మేరకు శుక్రవారం గడపగడపకు రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమంలో కొజ్జిరియా గ్రామ సచివాలయం పరిధిలో పాత కొజ్జిరియా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు ప్రభుత్వ విధానాలు గతం-ప్రస్తుత వైస్సార్సీపీ ప్రభుత్వం పాలన వ్యత్యాసాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిది కడియాల ప్రకాష్, కంచిలి మండల ఎంపీపీ పైలా దేవదాస్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ యన్ బాబురావు, ఏ ఎం సి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, సర్పంచ్ ఉప్పడ నీలా పద్మనాభం, ఉప్పడ రాజారెడ్డి, పిట్ట దేవేంద్ర రెడ్డి, ఎన్ని అశోక్, దక్కత నోకయ్య రెడ్డి, మురపల లచ్చయ్య, రంగాల జాని, రంపత్ని చిట్టిబాబు, బతకల భాస్కర్ రావు, డైరెక్టర్లు, మండల వైస్ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితరులున్నారు.

ప్రకృతి సేద్య చెరుకు రైతులతో చర్చ కార్యక్రమం

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలం చేపేనపేట గ్రామంలో మురగప్పన్ పారీ ఇ.ఐ.డి సుగర్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు ప్రకృతి వ్యవసాయ విధానంలో చెరుకు పండించే రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో చెరుకును ఎలా సాగు చేస్తున్నారు. అలాగే దిగుబడి ఎలా ఉంది పంటలో చేస్తున్న పద్ధతుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. దీనికి రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఏ విధంగా చేస్తున్నారో వాళ్లకు క్లుప్తంగా వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అయినా నక్క చిరంజీవి గ్రామాలలో జరుగుతున్న చెరుకు పంటలో ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి అలాగే రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు తదితర అంశాలు గురించి వాళ్లకు వివరించారు. ఇక్కడ రైతులు ప్రకృతి వ్యవసాయంలో చెరుకు పంటను ఎంతో ఆసక్తితో చేస్తున్నారని అలాగే మంచి దిగుబడులను కూడా పొందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చిన్నమ్మడు, జనార్ధన్, తిరుపతిరావు, లక్ష్మి, కృష్ణవేణి, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం కోసం ప్రార్ధనలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా బయటకు రావాలని శుక్రవారం స్థానిక మసీదులో ప్రార్ధనలు చేసారు. తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రతినిధి మహ్మద్ జిలానీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్ధనల్లో మాజీ ఎమ్పిపి దక్కత డిల్లీరావు, సాడి సహదేవ్, కాళ్ళ జయదేవ్, కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్‌కుమార్, ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, బత్తిన క్రిష్ణయ్య, జె. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

135 ఫైలేరియా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-జలుమూరు: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఫైలేరియా కిట్లు రోగులకు ఎంతో ఉపయుక్తమని పాతపట్నం సబ్ యూనిట్ మలేరియా అధికారి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జలుమూరు పీహెచ్సీకి 75, అచ్చుతాపురం పీహెచ్సీకి 30, సైరిగాం పిహెచ్సికి 30 చెప్పున 135 ఫైలేరియా కిట్లు పంపిణీ చేశారు. డా. కృష్ణ, సీహెచ్ పద్మావతి, హెచ్ఎస్ చినరాజులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.